క్లుప్తంగా

ఇరుముడితో శబరిమలకు



ఇరుముడి కడుతున్న మాలధారులు

తుగ్గలి : మండలంలోని పగిడిరాయి గ్రామం నుంచి బుధవారం 30 మందికి పైగా అయ్యప్ప మాలధారులు ఇరుముడులు స్వీకరించి శబరి మలకు తరలివెళ్లారు. గురుస్వామి కిరణ్ ఆధ్వ ర్యంలో గ్రామంలోని ఆంజనేయస్వామి ఆల యంలో మాలధారుల ప్రత్యేక పూజల అనంత రం ఇరుముడులు కట్టుకొని అయ్యప్ప స్వామి సన్నిధికి బయలుదేరారు.మాజీ ఎంపీపీ అనుం రాజు ఆదెమ్మ, రంగన్న దంపతులు మాల ధారులకు భిక్ష ఏర్పాటు చేశారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అయ్యప్పస్వాము లను ఊరేగింపుగా వీడ్కోలు పలికారు.

విద్యార్థులకు పలకల పంపిణీ

ఆలూరు రూరల్: మండలంలోని హత్తిబెళగల్ గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌-3 చదువు తున్న 35 మంది విద్యార్థులకు సామాజిక కార్యకర్త కమలాకర్ నాయుడు బుధవారం ఉచితంగా పలకలు పంపిణీ చేశారు. అంగన్ వాడీ సూపర్‌వైజర్ పద్మావతి, సెంటర్ టీచర్ లీలావతి,సురేష్ ఉన్నారు.

రేపు వేలం పాటలు

మద్దికెర : మండలంలోని పెరవలిలో వెలసిన శ్రీరంగనాథస్వామి దేవాలయంలో సంవ త్సరం పాటు టెంకాయలు, తమలపాకులు అమ్ముకునేందుకు దేవదాయ ధర్మదాయశాఖ ఆధ్వర్యంలో షీల్డ్ కొటేషన్, బహిరంగ వేలం ఈ నెల 20వ తేదీ ఉదయం 10:30 గంటలకు ఆలయ ఆవరణలో నిర్వహిస్తామని ఈఓ వీరయ్య బుధవారం తెలిపారు. ఆసక్తి గల పాటదారులు రూ.50 వేలు ధరావత్తు చెల్లించి పాల్గొనాలని సూచించారు.

నేడు గాదిలింగప్పతాత పూల జాతర

హాలహర్వి: మండలంలోని ప్రసిద్ధ క్షేత్రమైన గూళ్యం గ్రామంలోని గాదిలింగేశ్వరస్వామి 21వ పూల రథోత్సవం గురువారం నిర్వహిస్తు న్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. భక్తులు తరలి వచ్చి పూల రథోత్సవ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు.భక్తులకు ఆలయం లో అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

విద్యుత్‌ను పొదుపుగా వాడండి

దేవనకొండ: విద్యుత్ ఆదాతో సత్ఫలితాలు వస్తా యని, విద్యుత్‌ను విచ్చలవిడిగా వాడకుండా పొదుపుగా వాడాలని, భావితరాలకు ఆదాయ బ్రాండుగా మిగల్చాలని విద్యుత్‌శాఖ ఏఈ రవీం ద్ర తెలిపారు. ఈ మేరకు బుధవారం స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో విద్యుత్ పొదుపుపై అవగా హన సదస్సు నిర్వహించారు. పిల్లలకు స్కూల్ వయస్సు నుంచే విద్యుత్ ఆదాపై అవగాహన కలి ్పస్తే మంచి సత్ఫలితాలు వస్తాయని హెచ్‌ఎం మద్దిలేటి తెలిపారు. అనంతరం విద్యుత్ ఆదా కరపత్రాలను ప్రదర్శించారు.

ఈ- క్రాప్ చేయించుకోండి

హొళగుంద: రబీలో సాగు చేసిన పంటలను వచ్చే నెలాఖరు నాటికి ఈ- క్రాప్ నమోదు చేయించుకోవాలని ఆలూరు ఏడీఏ సునీత రైతులకు సూచించారు. బుధవారం హెబ్బటం గ్రామంలో ఏఓ ఆనంద్ లోకదక్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నానో యూరియా, నానో డీఏపీ, సాయిల్ హెల్త్ కార్డుల ప్రాముఖ్యత గురించి రైతు లకు వివరించారు. పంట బీమాకు దరఖాస్తు చేసుకోవాలని, రబీ పంటల సాగు విషయంలో వ్యవసాయాధికారుల సలహాలు, సూచనాలు పాటించాలని చెప్పారు. ఏఈఓ విరుపాక్షి, ఎంపీ ఈఓ నరసింహులు, రైతులు పాల్గొన్నారు.

చెక్ డ్యాంలతో భూగర్భ జలాల పెంపు

తుగ్గలి : చెక్ డ్యాంల నిర్మాణాలతో భూగర్భ జలాలు పెంపొందుతాయని ఆర్డీటీ ఎకాలజీ డైరె క్టర్ మురళీనాథ్, కోఆర్డినేటర్ భీమలింగప్ప అన్నారు. ఆర్డీటీ సహకారంతో రోళ్లపాడు వద్ద బుధవారం రూ.20 లక్షలతో చేపట్టనున్న చెక్ డ్యాం నిర్మాణానికి భూమి పూజ చేశారు. వారు మాట్లాడుతూ..ఏటికేటా వర్షాలు తగ్గిపోయి జలాలు అడుగంటి పోతున్నాయన్నారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఆర్డీటీ సంస్థ చెక్‌డ్యాంలు నిర్మిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ నీటి విలువను తెలుసుకుని జలాలు పెంచేందుకు పొలాల్లో నీటి కుంటలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయం చేసే రైతు లకు ఆర్డీటీ సంస్థ ప్రోత్సాహాన్ని ఇస్తోందని చెప్పారు. కార్యక్రమంలో సంస్థ సెక్టార్ టీం లీడర్ నరసింహులు, ఇంజినీర్ బాలాజీ, ఎస్టీవో చంద్ర శేఖర్, రైతులు పాల్గొన్నారు.

హెచ్ఐవీ రోగులపై వివక్ష చూపరాదు

ఆలూరు రూరల్: హెచ్‌ఐవీ రోగుల పట్ల వివక్ష చూపరాదని, వారిలో ఆత్మస్థైర్యాన్ని నిం పాలని ఆలూరు సీహెచ్‌సీ వైద్యుడు శ్రీకాంత్ అన్నారు. బుధవారం పట్టణంలోని పాత బస్టాండులో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆర్డీప్ మేనేజర్ మాలిక్ ఆధ్వర్యంలో హెచ్‌ఐ వీపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ..హెచ్‌ఐవీ అంటువ్యాధి కాదని అంటించుకునే వ్యాధి అన్నారు. నాలుగు మార్గాల ద్వారా వ్యాధి నియంత్రిం చవచ్చన్నారు. క్రమం తప్పకుండా మందులు వాడితే వ్యాధి నయం అవుతుందన్నారు. అనంతరం ఎయిడ్స్ నిర్మూలపై ప్రతిజ్ఞ చేశారు. సిబ్బంది పాల్గొన్నారు.

కియోస్క్‌లకు గ్రహణం

- రైతు సేవా కేంద్రాలను నిర్వీర్యం చేసే కుట్ర
- వినియోగానికి నోచుకోని కియోస్క్‌లు
- రైతులకు అందని సేవలు, సమాచారం
- వైఎస్సార్‌సీపీ హయాంలో వాటి ద్వారానే మందులు, ఎరువుల బుకింగ్

కూటమి ప్రభుత్వం రైతులకు ఉపయోగపడే వాటిని ఓ పద్ధతి ప్రకారం నిర్వీర్యం చేస్తోంది. గ్రామం ముంగిటే అన్నదాతలకు వ్యవసా యంలో అండగా నిలిచేందుకు ఏర్పాటు చేయబడిన రైతుభరోసా కేంద్రాల నుంచి సేవలు సక్రంగా అందని పరిస్థితి. వాటిల్లో కర్షకు లకు ఆధునిక సమాచారం అందించేందుకు ఏర్పాటు చేసిన కియోస్క్‌లు వినియోగానికి నోచుకోవడం లేదు. వైఎస్సార్‌సీపీ పాలనలో రైతులకు అవసరమైన ఎరువులు, పురుగు మందులు వీటి ద్వారానే బుక్ చేసుకునేవారు. వారికి ముంగిటకే డెలివరీ ఇచ్చేవారు. దీంతో సాగుదారులకు అవస్థలు తప్పేవి. ఇక వ్యవసాయంలోని ఆధునిక పద్ధతులు, దిగుబడుల సాధన, విక్రయాలు, యంత్రాలు తదితర సమాచారం కూడా పొందేవారు. ప్రస్తుతం వాటిని వినియోగించుకోకపోతుండటంతో యంత్రాలు మూలకు చేరాయి.

దేవనకొండ: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చాక ప్రజలకు ఉపయోగపడే సేవలను అటకెక్కించింది. ముఖ్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన రైతుభరోసా కేం ద్రాలను నిర్వీర్యం చేసే దిశగా అడుగులు వేస్తోంది. అధికారంలోకి రాగానే ఆర్భాటంగా రైతుభరోసా కేంద్రాల పేరును రైతుసేవా కేంద్రాలుగా మార్చినా సేవలను మాత్రం గాలికి వదిలేసింది. దీంతో రైతు సంక్షేమమే ధ్యేయంగా వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి ప్రారంభించిన రైతు భరోసా కేంద్రాల లక్ష్యం నీరుగారిపోయింది.

రైతులకు ప్రయోజనకరం

రైతుల ముంగిటకు వ్యవసాయశాఖ సేవలను, సాం కేతిక, శాస్త్రీయ పరిజ్ఞానాన్ని అందించేందుకు వైఎ స్సార్‌సీపీ ప్రభుత్వం ఆర్‌బీకేలను ఆప్రరంభించింది. ప్రతి ఆర్‌బీకేలోనూ రైతులకు అవసరమైన సమా చారం అందించడానికి కియోస్క్‌లను ఏర్పాటు చేసిం ది. నాలుగేళ్లపాటు విస్తృతంగా సేవలందించిన కియోస్క్‌లు ప్రభుత్వం మారడంతో మూలకు చేరాయి. రైతులకు అవసరమైన ఎరువులు, పురుగు మందులు, నాణ్యమైన విత్తనాలు స్థానికంగానే ఎలాంటి కష్టాలు లేకుండా అందించడానికి వీటిని ఏర్పాటు చేసింది. వీటి సాయంతో సాంకేతికంగా రైతులకు అవగాహన కల్పించడానికి ఎంతగానో ఉప యోగపడేవి. కానీ, నేడు రైతుసేవా కేంద్రాల ద్వారా ఎరువులు, పురుగు మందులు వంటివి అందించడం కూటమి ప్రభుత్వం నిలిపివేసింది. దీంతో వీటి ఉప యోగం లేకుండా పోవడంతో మూలకు చేరాయి.

సేవలకు దూరం...

రైతులకు అవసరమయ్యే ఎరువులు, పురుగు మదుల ధరలు, రైతులు పండించిన వ్యవసాయ

కోట్లాది రూపాయలు వృథా..

మండలంలో ఉన్న 22 రైతు సేవా కేంద్రాల్లో కియోస్క్‌లను గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వీటిలో ఒక్కో కేంద్రంలో ఒక్కో కియోస్క్ కోసం రూ.1.5లక్షల చొప్పున ఖర్చు చేసింది. ప్రస్తుతం వీటిని మూలకు చేర్చి కోట్లాది రూపాయలను కూటమి ప్రభుత్వం వృథా చేస్తుందని పలువురు మండి పడుతున్నారు. ఎన్నో ఉపయోగాలున్న కియోస్క్‌ల సేవలను పునరుద్ధరించాలంటూ పలువురు డిమాండ్ చేస్తున్నారు.

ఆలూరు నియోజకవర్గంలో మొత్తం రైతు సహాయ కేంద్రాలు	- 98
వీటిల్లో ఏర్పాటు చేసిన కియోస్క్‌లు	- 98
ఒక్కో కియోస్క్‌కు వెచ్చించిన మొత్తం	- రూ.1.5 లక్షలు
నిరుపయోగంగా మారడంతో వృథాగా మారిన ప్రజా సొమ్ము	- రూ.1.47 కోట్లు

ఉత్పత్తులకు మార్కెట్ ధరలు, సమీపంలోని మార్కెట్ ధరలు కియోస్క్ ద్వారా రైతులకు తెలిసే వి. దీంతో పాటు వాతావరణ సమాచారం, మార్పులు, సీజనల్ పంటల వివరాలు, లాభసాటి సాగు అవసరమైన సూచనలు కూడా అందేవి. కియోస్క్‌లను వినియోగించుకునేందుకు రైతులు కూడా ఆసక్తి చూపేవారు.

ఉపయోగాలు..

గ్రామ సచివాలయాలకు అనుబంధంగా రైతుభ రోసా కేంద్రాలను నిర్మించి డిజిటల్ కియోస్క్‌లను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వీటి ద్వారా సబ్సిడీ, నాన్ సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల వివరాలను పొందుపర్చారు. అవసరమైన రైతులు వాటిని బుకింగ్ చేసుకొని ఆన్ లైన్ పేమెంట్ పూర్తి చేస్తే వారి ముంగిటకే ఎం చుకున్న ఉత్పాదనలను దిగుమతి చేసేవి. కియోస్ క్‌ల ద్వారా రోజూ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగా లకు చెందిన సంక్షిప్త సమాచారాన్ని ప్రదర్శిస్తారు. అందుబాటులో ఉండే సాగు విధానాలు, సీహెచ్ సీల్లో యంత్ర పరికరాల అద్దె వివరాలు లభించేవి. పంటల వారీగా నాణ్యత ప్రమాణాలు వెల్లడించడం తో పాటు ఆ కేంద్రానికి ఐదు కి.మీ.దూరంలో సేకరణ కేంద్రాలు, తాజా కనీస మద్దతు ధరల వివ రాలు చూడొచ్చు. అన్ని వ్యవసాయ ఉత్పత్తుల తాజా ధరలు, ఏపీతో సహా ఇతర రాష్ట్రాల్లో వ్యవ సాయ ఉత్పత్తులు, ప్రాంతాల వారీగా గ్రాఫ్‌లతో ధరలు, దిగుబడి వ్యాపార వివరాలను ప్రద ర్శిస్తారు. అలాగే సమీపంలో ప్రయోగశాలలు, పరీ క్షల వివరాలు తెలుసుకోవచ్చు. వాతావరణ తాజా సమాచారం, మండలాల వారీగా వాతావరణ వివ రాలు, తేమ శాతం, గంటల వారీగా ఉష్ణోగ్రత, వర్ష పాతం వివరాలు ప్రదర్శిస్తారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, దరఖాస్తు విధానం, అర్హతలను తెలుసు కోవచ్చు. ఆర్బీకే చానల్ ద్వారా ఏ సమయంలో ఏ పంటకు చెందిన ప్రసారాలు ఉంటాయో కూడా ప్రదర్శించే వారు. వ్యవసాయ అనుబంధ రంగా లకు చెందిన సమస్త సమాచారాన్ని సింగిల్ ప్లాట్ ఫామ్ కిందకు తెచ్చి రైతులకు అందించాలని ప్రభు త్వం నాడు వీటిని ఏర్పాటు చేసింది. ఉత్పత్తుల ధరలు ఏ మార్కెట్‌లో ఏ సమయంలో ఎంత ఉన్నా యో తెలుసుకోవచ్చు. రైతులకొచ్చే ప్రతి సందేహా లకు కియోస్క్‌ల ద్వారా జవాబు లభించేలా మల్టీ పర్పస్ ఇన్ఫర్మేషన్ సెంటర్‌గా తీర్చి దిద్దారు.



దేవనకొండ రైతు సేవా కేంద్రంలో వృథాగా ఉన్న కియోస్క్

రైతులకు ఎంతో ఉపయోగకరం



గత ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన రైతుసేవా కేంద్రాల్లోని కియోస్క్‌లతో రైతులకు మేలు జరిగేది. ఎప్పటికప్పుడు సాంకేతికంగా సలహాలు అందించడంతో పాటు, ఎరువులు, పురుగు మందుల ధరలతో బ్లాక్ మార్కెట్‌ను నిలువరించేవారు. నేడు వాటిని మూలకు చేర్చడం వల్ల రైతులకు తీవ్ర నష్టం కలు గుతోంది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కియోస్క్‌లను తిరిగి అందుబా టులోకి తీసుకురావాలి.

– పెద్దారెడ్డి, రైతు, కొత్తపేట గ్రామం

గ్రామాల అభివృద్ధే లక్ష్యం



తుగ్గలిలో ఎల్ఎస్‌డీజీ శిక్షణలో మాట్లాడుతున్న జిల్లా అబ్జర్వర్ వెంకటరత్నం

కృష్ణగిరి: గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెట్టించ డమే లక్ష్యమని పత్తికొండ డీఎల్‌పీఓ వీరభద్రప్ప అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై బుధవారం జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ణాళి కలు రచించాలని, గ్రామాల అభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. పేదరికం లేని గ్రామంగా, ఆరోగ్యవంత గ్రామంగా తీర్చిదిద్దా లన్నదే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని, గ్రామ పం చాయతీల అభివృద్ధిపై అధికారులు దృష్టి సారిం చాలని తెలిపారు. అందరికీ సమన్యాయం, నీటి సమృద్ధి, పారిశుద్ధ్యం, ఇతర ఆంశాలపై అవగాహన కల్పించారు. ఎంపీడీఓ మోహన్‌కుమార్, ఈఓఆర్డీ చిన్న లచ్చప్ప పాల్గొన్నారు.

తుగ్గలి : ప్రణాళికతోనే గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా అబ్జర్వర్ వెంకటరత్నం అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో స్థానికీ కరణ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనపై సర్పం చ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి రెండు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. శిక్షణ తరగతు లను జిల్లా అబ్జర్వర్ పరిశీలించారు. ఆయన మాట్లా డుతూ..ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులను గుర్తించడంతో పాటు వాటిని పూర్తిచేసేం దుకు ఆర్థిక ప్రణాళిక ముఖ్యమన్నారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో ప్రాధా న్యతలకు అనుగుణంగా పనులకు నిధులు కేటా యించాలని సూచించారు. అనంతరం ఆర్థిక ప్రణా ళిక రూపకల్పనపై ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు.

ముగిసిన శిక్షణ..

పత్తికొండ ఎంపీడీఓ కార్యాలయంలో సుస్థిర అభి వృద్ధి లక్ష్యాల సాధనపై రెండు రోజులుగా నిర్వహి స్తున్న శిక్షణ కార్యక్రమం ముగిసింది. సచివాలయ సిబ్బందికి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనపై ట్రైనర్లు రామకృష్ణ, పవన్ శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం చక్రధర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎల్‌పీఓ వీరభద్రప్ప

మద్దికెర : గ్రామాలు సుస్థిర అభివృద్ధి సాధించేలా కృషి చేయాలని అబ్జర్వర్ వెంకటరమణ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో రెం డోరోజు శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా మాట్లా డుతూ గ్రామాల్లో వనరులను సద్వినియోగం చేసు కోవాలన్నారు. అభివృద్ధి, లక్ష్యాలను సాధనపై మం డలంలోని సర్పంచులు, కార్యదర్శులు, సచివా లయ సిబ్బందికి ఇచ్చారు. ఏఈ మయాంక్, ఏపీఎం రామాంజనేయులు, హెల్త్ ఎడ్యుకేటర్ అక్బ ర్‌బాషా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ త్రివేణి పాల్గొన్నారు.



కర్నూలు నగరంలో బుధవారం జరిగిన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేంద్ర రెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్‌కు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిశారు.

ఎల్లెల్సీ డీపీ కాలువకు కల్వర్టు నిర్మించండి



తెక్కలకోట రోడ్డులో ఎల్లెల్సీ 56వ డీపీ కాలువకు కల్వర్టు నిర్మించకుండా రోడ్డు పనులు చేపట్టిన దృశ్యం

హొళగుంద: స్థానిక తెక్కల కోట రోడ్డులో మండల కేంద్రం నుంచి హొన్నూరు కొట్టాల వరకు నిర్మిస్తున్న రోడ్డు మధ్యలో ఎల్లెల్సీ 56వ డీపీ కాలు వకు కల్వర్టు నిర్మించి పనులు కొనసాగించాలని రైతు సంఘం నాయకులు సింధువాళ కృష్ణయ్య, ఎరుకల రమేష్, మాబు, మల్లయ్య తదితరులు డిమాండ్ చేశారు. బుధవారం వారు డీపీ కాలువ వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. బీటీ రోడ్డుగా మారుస్తున్న ఈ రోడ్డులో భారీ వాహనాలు కూడా తిరుగుతాయని, క్రమంగా రద్దీ పెరుగుతందని చెప్పారు. ప్రస్తుతం రోడ్డు కింద సిమెంట్ పైపు మాత్రమే వేశారని, అం దులో నుంచి నీరు పొలాలకు వెళ్తున్నాయన్నారు. పైపులపై తారురోడ్డు వేస్తే వాహనాల బరువుకు తట్టుకోలేక కుంగిపోయి పొలాలకు సాగునీరు అం దని పరిస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. పీఆర్, ఇరిగేషన్ అధికారులు, కాంట్రాక్టర్ స్పందించి కల్వర్టు నిర్మించి రోడ్డు వేయాలని కోరారు.

మండల అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి



కర్నూలులో జెడ్పీ చైర్మన్‌ను కలిసిన ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ నాయకులు

హొళగుంద: మండలాభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని మండలానికి చెందిన ఎంపీటీ సీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ నాయకులు బుధ వారం కర్నూలులో జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డిని కలిసి కోరారు. పార్టీ నాయకులు కోగిలతోట శేషప్ప, ఎస్కే గిరి, ఈశా, ఎంపీటీసీలు మల్లికార్జున, శివన్న, మంజు నాయక్, షేక్షావలి, మల్లయ్య సర్పంచ్‌లు మౌలాలి, చాముండేశ్వరి కర్నూలు జిల్లా పరిషత్ కార్యాలయంలో చైర్మన్‌ను కలిసి మండలంలో నెల కొన్న సమస్యలను వివరించారు. నిధులు కేటాయిస్తే గ్రామాల్లో ప్రధాన సమస్యలు పరిష్కారమవు తాయని చెప్పారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారని వారు విలేకరులకు తెలిపారు.

సమయపాలన పాటించాలి



రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న ఎంఈఓ ఇందిర

వెల్దుర్తి(కృష్ణగిరి): ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఎం ఈఓలు ఇందిర, రమేష్ సూచించారు. మండలం లోని చెరుకులపాడు గ్రామంలోని ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను బుధవారం తనిఖీ చేసి రికార్డులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిం చారు. ఈ యేడాది పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేయాలని హెచ్‌ఎంకు సూచించారు. అలాగే సమ్మె టివ్ పరీక్షల ఫలితాలు ఆన్‌లైన్ చేయడం, ఆపార్‌లో విద్యార్థుల తప్పులను సరి చేయాలని చెప్పారు. మధ్యాహ్న భోజనం నాణ్యతగా అందించడంతో పాటు వంట చేసే పరిసరాలు శుభ్రంగా ఉంచుకో వాలని వంట ఏజెన్సీలను ఆదేశించారు.

దేశ ప్రగతికి పర్యావరణమే ఆధారం

పత్తికొండ(తుగ్గలి) : దేశ ప్రగతికి పర్యావరణమే ఆధారమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మాధురి అన్నారు. కళాశాల ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను మూడురోజులుగా జేసీబీ, ట్రాక్టర్ సాయంతో తొలగించారు. బుధవారం కళాశాల అధ్యాపకులతో కలిసి మొక్కలు నాటారు. మైదానాన్ని బొటానికల్ గార్డెన్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు, దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పవన్‌కుమార్, ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రామకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పత్తికొండ డిగ్రీ కాలేజీలో మొక్కలు నాటిన దృశ్యం

సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా మల్లికార్జున

మద్దికెర : మండల సర్పంచుల సంఘం అధ్యక్షు డిగా పెరవలి సర్పంచ్ కారుమంచి మల్లికార్జున, ఉపాధ్యక్షుడిగా ఎం.అగ్రహారం సర్పంచ్ బురు జుల విజయుడును బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ సర్పంచుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామ న్నారు. సర్పంచులు ఆంజనేయులు, సుహాసిని, కల్పన, రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం

వెల్దుర్తి(కృష్ణగిరి): ప్రజా సమస్యలను పరిష్కరించే వరకు పోరాడుదామని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అంజిబాబు, నగేష్ పిలుపునిచ్చారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో బుధవారం పార్టీ శాఖ మహాసభలో వారు పాల్గొని మాట్లాడారు. మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లను అధికారులు దృష్టికి తీసుకవచ్చి పరిష్కారా నికి చర్యలు తీసుకునేలా పార్టీ నేతలు కృషి చేయా లన్నారు. మండలంలోని ప్రతి చెరువును హంద్రీ నీవా నీటితో నింపి సాగు,తాగునీరు అందించాల ని, గ్రామాల్లో సీసీ రహదారులు, డ్రైనేజీలు వ్యవస్థ ఏర్పాటు చేయాలని, రైతులు పండించిన పంట లకు గిట్టుబాటు ధరలు కల్పించాలని తీర్మానం చేశారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే నిత్యావ సర ధరలు, ట్రూఅప్ చార్జీలు పెంచమని చెప్పి నేడు అన్నింటి ధరలు పెంచి జనంపై భారం మోపారని మండిపడ్డారు.అనంతరం నూతన కార్య వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్య దర్శిగా ఎస్. రాజు ఎన్నికయ్యారు. రాముడు, చిన్న యేసు, పాపరాయుడు, చిన్న యేసు, పెద్దన్న పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలకు పరిష్కారం



కడమకుంట్ల గ్రామంలో అర్జీలు పరిశీలిస్తున్న తహసీల్దార్ రమాదేవి



చిన్నహోతూరులో రెవెన్యూ అధికారులకు దరఖాస్తులు ఇస్తున్న రైతులు

తుగ్గలి : మండలంలోని కడమకుంట్ల గ్రామంలో బుధవారం అధికారులు రెవెన్యూ సదస్సు నిర్వహిం చారు. మండల ప్రత్యేక అధికారి సుధాకరరెడ్డి, తహ సీల్దార్ రమాదేవి రైతుల నుంచి అర్జీలు స్వీకరిం చారు. భూ సమస్యల పరిష్కారం కోసం నలుగురు రైతులు అర్జీలు సమర్పించారు.సర్పంచ్ మస్తాన్‌బీ, వీఆర్వో నాగేంద్ర, ఎండోమెంట్, ఫారెస్ట్ అధికా రులు పాల్గొన్నారు.

ఆస్పరి: మండలంలోని చిన్నహోతూరు గ్రామంలో బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. గ్రా మ రైతులు భూ సమస్యలు పరిష్కరించాలని డి ప్యూటీ తహసీల్దార్ భీమేష్‌కు దరఖాస్తులు ఇచ్చారు.

హొళగుంద: భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు సతీష్ అన్నారు. బుధవారం మండలం లోని గజ్జహళ్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు జరిగిం ది. భూముల విస్తీర్ణంలో హెచ్చుతగ్గులకు సంబం ధించి సమస్యలు, సర్వేలు, ఆన్‌లైన్ అడంగల్‌లో చేర్పులు మార్పులు తదితర వాటి సమస్యలను పరి ష్కరించాలని పదిమంది రైతులు అర్జీలు ఇచ్చారు. కార్యక్రమంలో డీటీ నిజాముద్దీన్, గిరిమల్ల, పం చాయతీ సెక్రటరి రంగస్వామి, ఎండోమెంట్ ఆఫీసర్ నరేంద్ర, వీఆర్‌ఓలు దామోదర, ప్రహ్లాద సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆలూరు రూరల్: రెవెన్యూ సదస్సు ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తహసీల్దార్ గోవింద్ సింగ్ అన్నారు. బుధవారం మండలంలోని హులేబీడు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహిం చారు. ఆయన మాట్లాడారు.రైతులు ఎదుర్కొం టున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటికి పరిష్కారం చూపుతామన్నారు. 10 మంది అర్జీలు అందించారన్నారు. గ్రామంలోని బీరప్ప ఆలయా నికి దారి చూపాలని ఆ కాలనీ వాసులు వినతి పత్రం అందజేశారు. మండల సర్వేయర్ అరుణ జ్యోతి, జూనియర్ అసిస్టెంట్ మహేష్, వీఆర్వోలు రవి కుమార్, లోకవీర, లింగన్న ఉన్నారు.

హాలహర్వి: రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన భూ సమస్యలపై విచారణ చేపట్టి త్వరితగతిన పరి ష్కారం చూపుతామని తహసీల్దార్ నజ్మాబాను, ఆర్ఐ మహేష్ తెలిపారు. బుధవారం మండలం లోని కొక్కరచేడు, మల్లికార్జునపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. మండల సర్వే యర్ మంజుభార్గవి, సర్పంచ్ మన్మధరెడ్డి, వీఆ ర్వోలు పెద్దన్న, మస్తాన్ పాల్గొన్నారు.

దేవనకొండ: మండలంలోని చెల్లెలచెలిమల గ్రామంలో బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహిం చారు. పట్టాదారు పాసు పుస్తకాల్లో తప్పులు, అడం గల్, వన్‌బీలో తప్పులు సరి చేయాలని పదిమంది రైతులు దరఖాస్తులు అందజేశారని తహసీల్దార్ లోకేశ్వరరావు తెలిపారు.

కృష్ణగిరి: భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని మండల ప్రత్యేక అధికారి నూకరాజు అన్నారు. మండలంలోని చుం చుఎర్రగుడి గ్రామంలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని రైతులను నుం చి అర్జీలను స్వీకరించారు. మొత్తం 28 అర్జీలు వచ్చి నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీటీ లక్ష్మిరాజు, ఫారెస్టు బీట్ అధికారి రామచంద్రుడు, వీఆర్వో గిడ్డయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు,

వెల్దుర్తి మండలంలో

వెల్దుర్తి (కృష్ణగిరి): మండలంలోని రామళ్లకోట గ్రామంలో బుధవారం తహసీల్దార్ చంద్రశేఖర్‌వర్మ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. మండల సర్వే యర్ హేమంత్‌రెడ్డి పాల్గొన్నారు.



హులేబీడులో అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్ గోవింద్ సింగ్

కూలీలకు పనులు కల్పించాలి

కృష్ణగిరి: గ్రామాల్లో ఉపాధి కూలీలకు పనులు కల్పించి వలసలు వెళ్లకుండా చూడాలని ఎంపీడీఓ మోహన్‌కుమార్ ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. స్థానిక కార్యాలయంలో బుధవారం ఆయన ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహిం చారు. గ్రామాల్లో అడిగిన వారందరికీ పనులు కల్పించాలన్నారు. పనులు కల్పిం చడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే చేసిన పనులకు సంబంధించి మస్టర్లను వెంటనే అప్‌లోడ్ చేయాలని కంప్యూటర్ ఆపరేటర్లకు సూచించారు. పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి కొలతల ఆధారంగా బిల్లులకు సిఫారస్సు చేయాలని టీఏలకు సూచించారు. ఏపీఓ నాగసులోచన పాల్గొన్నారు.

పిల్లల భవిష్యత్‌కు అంగన్‌వాడీలే పునాది

వెల్దుర్తి(కృష్ణగిరి): చిన్న పిల్లల భవిష్యత్‌కు అంగన్‌వాడీలే సరైన పునాది అని ఐసీ డీఎస్ సీడీపీఓ లూక్ అన్నారు. మండలంలోని చెరుకులపాడు, కొసానాపల్లె గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం ఆయన తనిఖీ చేసి పలు రికా ర్డులను పరిశీలించారు. కేంద్రాలకు వచ్చే విద్యార్థుల భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. నాణ్యమైన భోజనాన్ని అందించాలని, గర్భిణులు, బాలింత లకు ప్రభుత్వం నుంచే వచ్చే అన్ని రకాల సరుకులు అందించాలని, వంట చేసే ప్రాంతం శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.